■ Wanted Female Teachers Subject Teachers English, Maths, Social & science, Telugu, Hindi, P.E.T. Female for Classes 4th to 7th Std. Old Post Office. Ph : 79932 65416 [V- 791954]

■ Life Mart వారి స్వయం ఉపాధి శిక్షణ రూ. 10 వేలు పెట్టుబడితో ఇంటివద్దనే పనిచేస్తూ నెలకు 30-50 వేలు పైగా సంపాదించుకునే అవకాశం, ఉచిత ట్రైనింగ్. ఫోన్ : 90305 12345 [V- 2263]

■ విశాఖపట్నం ద్వారకానగర్ క్రైస్తవ బుక్ షాపులో వర్క్ చేయుటకు 30 సం॥లోపు ఇంటర్ / డిగ్రీ చదివిన యువతీ / యువకులు కావలెను. టైమింగ్స్ 10am - 8:30pm జీతం : 9000/-. ఫోన్ : 98662 68791, 0891-2501513 [V- 791901]

■ Wanted Delivery Boys 5 No's, Salary 10,000/- to 12,000/- Education 10th or Inter Trackoncouriers, Donda parthy. Cont : 79816 34949, 92913 70827 [V-778117]

■ నిరుద్యోగులకు కారు టెక్నీషియన్, కారు సేల్స్ అసిస్టెంట్స్, Hotel Industry Chef, Food Associate, కంప్యూటర్, టైపింగ్, ఇంగ్లీష్ కోర్సులకు ఉచిత శిక్షణ, హాస్టలు, ఉద్యోగము కల్పించబడును. వయస్సు : 18-30 సం॥, వైజాగ్. ఫోన్ : 90143 50860, 97047 04848 [V-9717]

■ IT Placements (Software Jobs) in MNC's For Freshers and Experienced, Good Communication Skills are Required. Cont : 99499 08738 [V-9718]

■ ఫీల్డ్ సూపర్‌వైజర్స్ కావలెను : సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్ సర్వీస్ అనుభవం ఉండాలి. జీతం : 18 వేలు. RSR జగదాంబ - CMR రోడ్, వైజాగ్. ఫోన్ : 77029 59468, 87904 11889 [V-196]

■ రుషికొండ హాస్పిటల్‌లో లేడీ ASO సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు : 50 సం॥ వరకు. జీతం : 15వేలు. ఫోన్ : 97057 67888, 70932 41987 [V- 1504]

■ టెలికాలర్స్ / ఆఫీస్ అసిస్టెంట్స్ సీనియర్స్ / ఫ్రెషర్స్ అక్కయ్యపాలెం, ఆఫీస్ నందు జీతం, మంచి ఇన్సెంటివ్స్, బైక్ ఫండ్‌పై వర్క్ చేయుటకు వెంటనే కావలెను. 94925 24807 [V- 791849]

■ డైరెక్ట్ జాబ్స్ : ఆఫీస్ కొరకు రిసెప్షనిస్ట్, టెలీ కాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్, డెలివరీ బాయ్స్, మేనేజర్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. జీతం : 15k to 25k. ఫోన్ : 90304 27839 [V-791781]

■ సీతమ్మధారలో గల మెడికల్ షాప్‌లో పనిచేయుటకు 3సం॥లు మెడికల్ రిటైల్‌లో అనుభవం గల సేల్స్ బోయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. ఫోన్ : 98665 39693 [V-11251]

■ విజయవాడలో ప్రముఖ A/c & కూలర్స్ రెంటల్ కంపెనీకి హెల్పర్స్, డ్రోస్ డ్రైవర్లు, A/c టెక్నీషియన్స్ (28 సం॥లోపు) కావలెను. 18,000/- + రూమ్ + భోజనం + ఫ్రీ ట్రైనింగ్. ✆ 90300 44622. [B-1142254]

■ ప్రముఖ కేబుల్ సంస్థ వైజాగ్ నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను.(Male) చదువు అవసరం లేదు, వ:8-40సం॥, జీ:10-15వేలు, భోజన వసతి+PF+ESI.✆ 8341024265, 9989895922 [G-782060]

■ ** ₹ 2000/- GST లైసెన్స్‌తో ఫైనాన్స్/ కిరాణా/ రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజూ ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయిస్‌కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్ ✆ : 73823 72672 ** [R-803]

■ Online work form Home Opportunity Looking for 5 Young & Dynamic People. Free Training Provided ✆ 90631 31132 [B-1613]

■ ప్రముఖ బ్యాంక్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం : ద్వారకానగర్ (జనరల్ షిఫ్ట్), జీతం : 7500/- + ఇన్సెంటివ్స్, Age : 35 to 53 yrs. సంప్ర ✆ 99128 84305 [B-488]

■ Software Backdoor & బ్యాంకుల నందు కాంట్రాక్టు పద్ధతిలో వర్క్ చేయ డానికి ఫిమేల్ స్టాఫ్ అ.కా.ను. forward డీటెయిల్స్ వాట్సాప్ 6281159171 [HA-27384]

■ VIP'sఇంట్లో పేషెంట్‌ని చూసుకోదానికి స్త్రీలు/పు రుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q: 5th- డిగ్రీ. 10- 30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd. 7995365999 [HA-503]

■ కావేరి అగ్రో ప్రైవేట్ సంస్థ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం: 13-18 వేలు, సంప్ర: Ph: 9631767312, 9494576552 [HA-506]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోవడానికి వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18k, ఏజెంట్ కమీషన్ 3k ఫోన్: 9848571888 / 7569955551. [H-783650]

■ హరేకృష్ణ హోంకేర్ నందు విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్, చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (స్త్రీ/పు) కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం : 16,000/- ✆ 96406 48899 [B-505]

■ Wanted Office Boy / Store helper (Male). Contact: 9396788811 [G-5333]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీ లించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు రూరల్: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం పాడేరు మండలం లగిసపల్లి గ్రామ సచివాలయం పరిధిలో లగిసపల్లి, ఉగ్గం గొయ్యి, సంపంగిగరువు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పథకాలు మంజూరు కాకపోతే అర్హులైన వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలో వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా వచ్చే సొమ్మును వృథా ఖర్చులకు కాకుండా కుటుంబం ఆర్థిక ప్రగతికి ఉపయోగపడే యూనిట్ల ఏర్పాటుకు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కె.కనకలమ్మ, లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, ఎంపీటీసీ సభ్యులు లకే రామకృష్ణపాత్రుడు, దూసురి సన్యాసయ్య, సల్లా చిట్టమ్మ, సర్పంచ్‌లు గబ్బాడ చిట్టిబాబు, వనుగు బసవన్న దొర, మాజీ సర్పంచ్‌లు బొంజుబాబు, దశమూర్తి, మినుముల కన్నాపాత్రుడు, కూతంగి సూరిబాబు, సీనియర్ నాయకులు పసుపుల సత్యనారాయణ, కిల్లో ఈశ్వర్‌రావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే లక్ష్యం



ఆర్జీపురంలో పథకాల లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

- రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి
- గడప గడపకు మన ప్రభుత్వానికి విశేష స్పందన

గంగవరం : అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చూకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గంగవరం మండలం ముల్లేరు సచివాలయం పరిధిలో ఆర్‌బీ పురం, వడ్డి చెరువు, లొజ్జిపాలెం, బీఎస్‌ఆర్ పట్నం గ్రామాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 410 గడపలను సందర్శించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారానికి చర్యలు తీసుకంటామని హామీ ఇచ్చారు. ముల్లేరు సచివాలయం పరిధిలో వివిధ పథకాల కింద ఈ ఏడాది సుమారు 1100 మంది లబ్ధిదారులకు రూ.3.5కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే వివరించారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్య పరిష్కరించామన్నారు. ప్రతీ కుటుంబంలో ప్రభుత్వం ద్వారా ఏదొక పథకం ద్వారా పథకం లబ్ధిపొందిన వారు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహశీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీపీ కృష్ణారెడ్డి, రంపచోడవరం, గంగవరం జడ్పీటీసీ బేబిరత్నం, పండ వెంకట్లక్ష్మి, వైస్ ఎంపీపీలు కె. రామతులసి, కుంజం గంగాదేవి, ఎంపీటీసీ సభ్యులు కనకలక్ష్మి, వెంకటలక్ష్మి, పద్మవతి. ముల్లేరు సర్పంచ్ కుంజం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కళాశాల భవనాలకు శంకుస్థాపన



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు నాడు-నేడు నిధులు రూ.40లక్షలతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కళాశాల విదార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సర్పంచ్ కలుముల అక్కమ్మ, ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ బేబీ రత్నం, ప్రిన్సిపాల్ కె. కృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త వెంకటరావు మృతికి సంతాపం

పెదగార్లపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త సూరంపూడి వెంకటరావు మృతిపై ఎమ్మెల్యే నాగుపల్లి ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ నాయకులు సంతాపం తెలిపారు. శనివారం పెదగార్లపాడు గ్రామంలో ఆయన కుమారుడు అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి సూరంపూడి ఏడుకొండలరావు, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాగుపల్లి ధనలక్ష్మి, ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి డీసీసీబీ మాజీ డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించి ధైర్యం చెప్పారు.





బాలికల సంరక్షణకు భరోసా

- లైంగిక వేధింపుల నుంచి రక్షణ
- ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె
- ఎంఈవోల పర్యవేక్షణలో చర్యలు
- ప్రభుత్వ నిర్ణయంపై బాలికల హర్షం

ముంచంగిపుట్టు: రాష్ట్రంలో బాలికల భద్రతకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థినుల భద్రత కోసం ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేస్తున్నారు. కొందరు ఆకతాయిల వేధింపులకు గురయ్యే విద్యార్థినులు ఫిర్యాదులను ఈ పెట్టెల్లో వేయవచ్చు. ఎవరైనా తప్పుడు ఉద్దేశంతో బాలికలను తాకినా, అనుకోకుండా ఆపద ఎదురైతే ఎవరికి చెప్పాలి, ఎలా తెలియజేయాలి అనే అంశాలపై అవగాహన పొందేలా పాఠశాలల వద్ద ఫ్లెక్సీలు, పోస్టర్లలో తెలియజేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాలతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఎప్పటికప్పుడు చర్యలు

పాఠశాల వద్ద హెచ్ఎం గదికి సమీపంలో అందరికీ కనిపించేలా బాలికల కోసం ప్రత్యేక ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేశారు. రాత పూర్వకంగా విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యను వీటి ద్వారా తెలియజేయాలి. ఈ పెట్టెల్లోని ఫిర్యాదులను ఎప్పటికప్పుడూ మండల విద్యాశాఖ అధికారి పరిష్కరిస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెట్టెల్లోని ఫిర్యాదులను పరిశీలించి ఎంఈవోకు



ముంచంగిపుట్టు బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టె

సమాచారమిస్తారు. ఎంఈవో ఆ ఫిర్యాదులపై పదిహేను రోజులకోసారి మహిళాపోలీసు, వైద్య ఆరోగ్యశాఖ ఏఎన్ఎంల సమక్షంలో తెరిచి పరిశీలించి, విచారణ చేసి చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా ఫిర్యాదు చేసిన విద్యార్థినుల పేరులను గోప్యంగా ఉంచుతారు.

పాఠశాలల్లో ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటు

బాలికలు, విద్యార్థినులకు రక్షణగా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. బాలికల ప్రవర్తనలో ఆకస్మిక మార్పు, ముభావంగా ఉండడం,ఇ తరుల నుంచి దూరం ఉండడం, ఆహారం, నిద్రలో మార్పులు, భయంభయంగా ఉండడం జరిగితే వేధింపులకు గురయ్యారని గుర్తించవచ్చు. అలాంటి వారి కోసం ప్రభుత్వం పలు ఉచిత కాల్ సెంటర్ నంబర్లు అందుబాటులో ఉంచింది. వేధింపులకు గురైనా, శరీరంపై చేయి వేసిన చైల్డ్ లైన్ నంబర్ 1098, పోలీసు 100, దిశా హెల్ప్‌లైన్ నంబర్ 112, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, అత్యవసర సేవల కోసం 108కు 24 గంటల్లో ఏ సమయంలోనైనా ఫిర్యాదు చేయవచ్చు. ఈ హెల్ప్‌లైన్ నంబర్లతో ప్రత్యేకంగా పోస్టర్లు ముద్రించి విద్యార్థినులు, పాఠశాలకు వచ్చే సందర్శకులకు కనిపించేలా ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై విద్యార్థినుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో విద్యాసంస్థల వివరాలు

జిల్లాలో 138 హైస్కూళ్లు, 19 కస్తూర్బా విద్యాలయాలు, 203 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, 22 గిరిజన సంక్షేమ గురుకులాలు, 16 ఏకలవ్య మోడల్ స్కూళ్లు,50 ఎయిడెడ్ పాఠశాలలు ఉండగా 1,27,246 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 46,489 మంది బాలికలు ఉన్నారు.


ముంచంగిపుట్టు బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టె వద్ద విద్యార్థినులు, ఉపాధ్యాయులు

విద్యార్థినులకు పూర్తి రక్షణ



విద్యార్థినుల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పాఠశాలలు,కళాశాలల్లో ఫిర్యాదుల పెట్టెలు, హెల్ప్‌లైన్ నంబర్ల ఏర్పాటుతో వేధింపులకు అడ్డుకట్ట పడుతుంది.

– కిల్లో శశికళ, 7వ తరగతి విద్యార్థిని, జీటీడబ్ల్యూఏ పాఠశాల–2.ముంచంగిపుట్టు

వేధిస్తే కఠినంగా చర్యలు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి. బాలికల విద్యకు పెద్దపీట వేయడమే కాకుండా వారి భద్రతకు భరోసా కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. వేధింపులకు గురవుతున్న బాలికలకు ఇలాంటి నిర్ణయం ఆత్మస్థైర్యం ఇస్తుంది. దీనిపై అవగాహన కల్పించాలి. బాలికల పట్ల దారుణాలకు పాల్పడిన వారిపై చర్యలు కఠినంగా ఉంటాయి.

– జల్లిపల్లి సుభద్ర, జెడ్పీ చైర్‌పర్సన్

పేర్లు గోప్యంగా ఉంచుతాం



బాలిక సంరక్షణ పథకం ద్వారా బాలికలు, విద్యార్థినులకు పూర్తి రక్షణ ఏర్పాడుతుంది. ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె, హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచుతున్నాం. లైంగిక వేధింపులకు గురి చేసే వారికి శిక్ష పడేలా ఇవి దోహదపడతాయి.ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. ఫిర్యాదు చేసేవారి పేర్లు గోప్యంగా ఉంచుతాం.

– డాక్టర్ పి.రమేష్, జిల్లా విద్యాశాఖాధికారి

క్లుప్తంగా

13 మంది రక్తదానం


రక్తదానం చేస్తున్న జవాన్లు

వై.రామవరం: రక్తదాన దినోత్సవం పురస్కరించుకుని శనివారం స్థానిక సీహెచ్‌సీలో సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ డి42 బెటాలియన్ అసిస్టెంటు కమాండెంటు ఎమ్ ఎల్ నాయుడు ఆధ్వర్యంలో 13 మంది రక్తదానం చేయగా వీరిలో ఏడుగురు జవాన్లు ఉన్నారు. సీఆర్‌పీఎఫ్ డి42 బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, వైద్యాధికారులు రాహుల్, సుదర్శన్ సిబ్బంది, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ రుణాలపట్ల అప్రమత్తత


మాట్లాడుతున్న ఎస్‌ఐ సంతోష్‌కుమార్

డుంబ్రిగుడ: ఆన్‌లైన్ రుణ యాప్‌ల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సంతోష్‌కుమార్ సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రైవేటు రుణ యాప్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ అప్పులు ప్రాణానికి ముప్పు లాంటిదన్నారు. గంజాయి, మద్యానికి దూరంగా ఉండి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ పార్వతి, ఎన్ఎస్ఎస్ పీవో అప్పలనాయుడు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించాలి


ఐడీ కార్డులు అందజేస్తున్న చైర్మన్ రాకేష్

డుంబ్రిగుడ: గిరిజనులకు చట్టాలపై అవగాహన కల్పించాలని మానవ హక్కుల నేర నిరోధక సంఘం జేఏసీ జాతీయ చైర్మన్ బోడ రాకేష్‌నాయక్ సూచించారు. శనివారం సంతబయలలో జరిగిన జేఏసీ ఏరియా కార్యకర్గ సమావేశంలో సభ్యులకు ఐడీ కార్డులు అందజేశారు. మానవ హక్కుల నేరనిరోధక సంఘం అధ్యక్షుడు పెలమాల ధర్మ, చట్టు మోహన్, సభ్యులు రవీంద్ర, మహేష్ పాల్గొన్నారు.

నగదు, బంగారు ఆభరణాలు అపహరణ


బస్సులో తనిఖీ చేస్తున్న రాజవొమ్మంగి ఎస్ఐ గోపీ నరేంద్రప్రసాద్, సిబ్బంది

రాజవొమ్మంగి: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళకు చెందిన రూ.20 వేల నగదు, బంగారు ఆభరణాలు మాయమయ్యాయి. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి కాసులమ్మ అనే మహిళ జడ్డంగి నుంచి నర్సీపట్నం వెళ్లేందుకు శనివారం ఆర్టీసీ బస్సు ఎక్కింది. రాజవొమ్మంగి చేరుకొనే సరికి చిన్న కవర్‌లో ఉంచిన రూ.20వేల నగదు, బంగారు ఆభరణాలు, వెండి పట్టీలు ఎవరో దొంగిలించనట్టు గమనించింది. స్థానిక ఎస్ఐ గోపీ నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బస్సులో ఉన్నవారిని తనిఖీ చేశారు. సొత్తు లభించకపోవడంతో, ఏం జరిగిందో దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మేకలు, నాటుకోళ్లకు గిరాకీ


మేకలను కొనుగోలు చేస్తున్న గిరిజనులు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో మేకలకు, నాటుకోళ్లకు మంచి గిరాకీ ఏర్పడింది. దసరా పండగ నేపథ్యంలో కొనుగోలుకు పోటీపడ్డారు. ధరలు అమాంతం పెరిగాయి. నాటుకోడి సైజును బట్టి రూ.300 నుంచి రూ.2 వేల వరకు ధర పలికింది. మేకలు కూడా రూ.2500 నుంచి రూ.10 వేలకు విక్రయించారు. మంచి ధరలు రావడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు.

గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి


చినార్యూకరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ పాయం రంగమ్మ

కూనవరం: అటవీహక్కులకు సంబంధించిన గ్రామ సభలను(ఆర్వోఎఫ్ఆర్) సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పాయం రంగమ్మ కోరారు. మండల పరిధిలోని చినార్కూరు పంచాయతీలో శనివారం సర్పంచ్ సున్నం అభిరామ్ అధ్యక్షతన జరిగిన అటవీహక్కుల గ్రామసభలో ఆమె మాట్లాడారు. పోడుభూములు సాగుచేసుకుంటున్న అర్హత కలిగిన గిరిజన రైతులందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. అనతరం చైర్మన్ కుడియం శ్రీను, కార్యదర్శి గొర్రె కన్నయ్యలతో కలిపి 11 సభ్యులతో అటవీహక్కుల కమిటీని ఏర్పాటుచేశారు. వీఆర్వో ధర్మరాజు, పంచాయతీ కార్యదర్శి శివమణికంఠ, ఎఫ్‌బీవో భీమ్, కె.జంపన్నరాజు పాల్గొన్నారు.

ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సంఘంపై ఫిర్యాదు



అదనపు ఎస్ఐ హనుమంతరావుకు ఫిర్యాదు ప్రతులు అందజేస్తున్న వాల్మీకి సంఘం ప్రతినిధులు

అడ్డతీగల: వాల్మీకి తెగపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న ఆదివాసీ(గిరిజన) ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం బాధ్యులపై కేసులు పెట్టాలని కోరుతూ అడ్డతీగల పోలీస్‌స్టేషన్‌లో శనివారం పలువురు వాల్మీకి సంఘం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అడ్డతీగల అదనపు ఎస్ఐ హనుమంతరావుకి ఫిర్యాదు ప్రతులను, ఆధారాలను అందజేశారు. గతంలో కూడా ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేశారని చెప్పారు. రాజ్యాంగం తమకు కల్పించిన హక్కును కాలరాయాలని చూస్తూ తీవ్రమానసిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు. అందుకే సంఘం మీద తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో జిల్లా వాల్మీకి సంఘం కార్యదర్శి అక్కపల్లి చిన్నిబాబు,ఇతర సభ్యులు గొర్లె నిశాంత్,కంభం సింగ్,అక్కపల్లి చిన్నబ్బాయి, యాదల విజయ్,పుడిగి సునీల్,పిడిగి రత్నరాజు,చిక్కుడు సుందరరావు తదితరులు ఉన్నారు.

నేడు సరస్వతీ పూజ

అడ్డతీగల: శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం మూలానక్షత్రం పురస్కరించుకుని స్థానిక సినిమా హాలు కాలనీలోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద సరస్వతీ పూజ నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానున్న ఈ సమావేశానికి విద్యార్థులు హాజరుకావాలని వారు కోరారు. పూజలో పాల్గొన్న విద్యార్థులకు పుస్తకం, పెన్ను అందజేస్తామన్నారు. పూజా సామగ్రి తీసుకురావాలని వారు కోరారు.

నాలుగో తేదీన మండల సమావేశం

అడ్డతీగల: అడ్డతీగల మండల పరిషత్ సమావేశం ఈనెల నాలుగున నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీవో బీడీకే రత్నరాజు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి ఎంపీపీ బొడ్డపాటి రాఘవ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల మండలస్థాయి అధికారులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

మన్యంలో విస్తారంగా వర్షాలు


అనంతగిరిలో కురుస్తున్న వర్షం

అనంతగిరి: అనంతగిరి, ముంచంగిపుట్టు మండలాల్లో భారీ వర్షం కురిసింది. రహదారులు జలమయమయ్యాయి. ఘాట్‌రోడ్డులోని అస్తవ్యస్తంగా మారింది. రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గెడ్డలు, వాగులు పొంగిప్రవహిస్తుండటంతో మారుమూల గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రొంపల్లి, పినకోట, పెదకోట, కివర్ల పంచాయతీలోని పలు గ్రామాలకు


పొంగి ప్రవహిస్తున్న గోస్తనీ నది

వెళ్లేమార్గమధ్యలో గెడ్డలు పొంగిప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. దీంతో గిరిజనులు ఇళ్లకే పరిమితమయ్యారు.

చింతపల్లి రూరల్: మండల కేంద్రంలో శనివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు వర్షం కురవడంతో కొంతసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. వెంటనే విద్యుత్ సిబ్బంది పునరుద్ధరణ చర్యలు చేపట్టారు.

లంపీ స్కిన్ వ్యాధి పట్ల అప్రమత్తత

హుకుంపేట: దేశ వ్యాప్తంగా వ్యాపిస్తున్న లంపీ స్కిన్ వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కూడా రాజాబాబు సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశువులకు లంపీ స్కిన్ వ్యాధి సోకుతున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యాక్సినేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేవీఆర్‌కే రాజు మృతికి సంతాపం

పాడేరు రూరల్ : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కేవీఆర్‌కే రాజు అకాల మరణం పట్ల రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు, కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ సొనారి గంగరాజు, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ ప్రసాద్, ఆస్పత్రి సీనియర్ వైద్యుడు డాక్టర్ కె.కృష్ణారావు, జిల్లా కోర్డినేటర్ కోటేశ్వరావు సంతాపం తెలిపారు. ఈ మేరకు వారు ప్రకటన విడుదల చేశారు. ఆయన మృతి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీకి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ

వీఆర్‌పురం: పోలవరం ప్రాజెక్ట్ గిరిజనేతర నిర్వాసితులకు రేఖపల్లిలోని మినీగురుకులంలో ఆదివారం ఆర్అండ్ఆర్ ఇళ్ల పట్టాలను రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులమీదుగా అందజేస్తామని తహసీల్దార్ ఎస్.శ్రీధర్ తెలిపారు. మండలంలోని 41.15 కాంటూరు పరిధి 14 గ్రామాల్లో 570 మంది గిరిజనేతర నిర్వాసితులకు పశ్చిమగోదావరి జిల్లాలో ఆర్అండ్ఆర్ కాలనీల్లో ఇళ్లు నిర్మించినట్టు చెప్పారు. లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఎమ్మెల్యే అందజేస్తారని ఆయన తెలిపారు. ఆ లబ్దిదారులకు సంబంధించిన ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే అందచేస్తారని ఆయన తెలిపారు.

నేడు మాంసం విక్రయాల నిషేధం

రాజవొమ్మంగి: గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం మాంసం విక్రయాలు నిషేధించినట్టు ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. ఫాస్ట్ ఫుడ్ క్యాంటిన్లలో కూడా మాంసాహార విక్రయాలు నిషేధమని తెలిపారు.

మ్యుటేషన్ సమస్యల పరిష్కారంపై గ్రామసభ

వై.రామవరం : దేవరమడుగుల గ్రామంలో శనివారం మ్యుటేషన్ సమస్యల పరిష్కరంపై తహసీల్దార్ కె. సుధాకర్ గ్రామసభ నిర్వహించారు. జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, ఎంపీపీ కడబాల ఆనందరావు, సర్పంచ్ ముత్యాల నూకరాజు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆర్ఐ ఎ.తాతారావు, తదితర రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

కి తప్పనిరిగా హాజరుకావాలని సూచించారు.

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిపై ఆరోపణలు తగదు


మాట్లాడుతున్న చింతపల్లి, కొయ్యూరు జెడ్పీటీసీలు

చింతపల్లి రూరల్: పాడేరు ఎమ్మెల్యే కొట్టిగుళ్లి భాగ్యలక్ష్మిపై మాజీ ఎంపీపీ వంతల బాబూరావు అసత్య ఆరోపణలు చేయడం తగదని చింతపల్లి, కొయ్యూరు జెడ్పీటీసీలు పోతురాజు బాలయ్య వోరా నూకరాజు హితువు పలికారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కొమ్మంగి పంచాయతీ పార్లబందకు చెందిన బాబూరావుకు చింతపల్లి 3–సెగ్మెంట్ నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిత్వం కేటాయించి గెలిపించారన్నారు. సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు దురియా పుష్పలత, మండలపార్టీ అధ్యక్షుడు మోరి రవి, జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే చర్యలు


చెరుకుమడత బల్లుగుడ రహదారి పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి..

అనంతగిరి: చెరుకుమడత నుంచి బల్లుగుడ వరకు చేపట్టిన రహదారి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎంపీపీ శెట్టి నీలవేణి హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు ఆమె, ఎంపీడీఓ శ్రీహర్షిత్ శనివారం నిర్మాణ పనులను పరిశీలించారు. కాంక్రీట్ వేయకుండా కల్వర్టు నిర్మాణం చేపడుతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేదిలేదన్నారు. గుమ్మ పాఠశాలలోని నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలోని పెదబిడ్డ సర్పంచ్ పెంటమ్మ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జీ కృష్ణమూర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రోగిని తరలించేందుకు అష్టకష్టాలు


అనారోగ్యానికి గురైన పూర్ణను డోలీలో మోసుకువెళ్తున్న గిరిజనులు

కొయ్యూరు: అనారోగ్యానికి గురైన వ్యక్తిని ఆస్పత్రికి తరలించేందుకు మారుమూల గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. యూ చీడిపాలెం పంచాయతీ నీలవరం గ్రామానికి చెందిన పంపా పూర్ణ అనే వ్యక్తికి శనివారం ఆరోగ్యం విషమించింది. దీంతో అతనిని డోలీలో మోసుకొని ఐదు కిలోమీటర్ల వరకు తీసుకువెళ్లారు. మార్గంలోని పలకజీడి కాలువను దాటించారు. అక్కడి నుంచి రహదారి సౌకర్యం ఉండటంతో ద్విచక్రవాహనంపై ఆస్పత్రికి తరలించారు. రోడ్డు, వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

జిల్లా పొలంబడి కార్యక్రమం ట్రైనర్ చిరంజీవి


వారాడలో మాట్లాడుతున్న పొలంబడి ట్రైనర్ చిరంజీవి

కె.కోటపాడు: సహజ వనరులను ఉపయోగించుకుంటూ సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సాగు చేపడితే రైతులు మంచి దిగుబడి సాధించవచ్చునని జిల్లా పొలంబడి కార్యక్రమం మాస్టర్ ట్రైనర్ చిరంజీవి అన్నారు. శనివారం వారాడలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి ఒక రోజు రైతులకు సాగు సూచనలను క్షేత్ర స్థాయిలో ఇచ్చేందుకు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పిలకల దశలో వరి పంటకు పలుచోట్ల పొడతెగులు ఆశిస్తుందన్నారు. దీని నివారణకు ఎకరానికి 400 ఎంఎల్‌ల మిశ్రమాన్ని 200 లీటర్ల నీటిలో వేసి పంటకు పిచికారీ చేయాలని సూచించారు. వరి పంట ఆరోగ్యవంతంగా లేకపోతే ఎకరానికి 20 కిలోల యూరియా వేయాలని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ లెక్కల నాగ విజయలక్ష్మి, ఏవో సోమశేఖర్, పొలంబడి సూపర్‌వైజర్ హేమ, ఏఈవో లైలాదేవి, సర్పంచ్ గొర్రుపోటు సౌజన్య, ఉప సర్పంచ్ చిరికి గోవింద పాల్గొన్నారు.

బ్యాంక్ లింకేజీ రుణాలతో ఆర్థికాభివృద్ధి


మాట్లాడుతున్న ఏపీఎం వెంకటలక్ష్మి

కె.కోటపాడు: మండలంలోని 1,562 డ్వాక్రా సంఘాల్లో మహిళలు బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలని వెలుగు ఏపీఎం వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలోని వీవోఏ, సీసీల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామ స్థాయిలో డ్వాక్రా సంఘాలతో 15 రోజులపాటు సోషల్ మొబలైజేషన్ సమావేశాలను నిర్వహించాలని సూచించారు. బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాలను సక్రమంగా కట్టని గ్రూపులతోనే వాటిని చెల్లించేలా చేయాలన్నారు. మరలా బ్యాంక్ లింకేజీ రుణాలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీసీలు వెంకటరావు, సూర్యనారాయణ, సన్యాసిరావు, సీతంనాయుడు, సింహచలంనాయుడు, సురేష్ పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మి అలంకరణలో దుర్గమ్మ


బాలికలకు షోడశోపచార పూజలు


సారెను తీసుకెళ్తున్న భక్తులు


యండపల్లివలసలో పూజలు చేస్తున్న భక్తులు

రాజవొమ్మంగి : శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి ఆలయాల్లో అమ్మవారు శనివారం శ్రీమహాలక్ష్మి అలకంరణలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. రాజవొమ్మంగి, దూసరపాము, జడ్డంగి, కొండపల్లి, శరభవరం, లాగరాయి, వైకుంఠపురం, చెరకుంపాలెం తదితర గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుర్గమ్మకు సారె సమర్పణ

కొయ్యూరు: ఇక్కడ కొండపై వెలసిన కనకదుర్గమ్మకు శనివారం భక్తులు సారెను ఊరేగింపుగా తీసుకువెళ్లి సమర్పించారు. ఆలయం వద్ద అన్నసమారాధన ఏర్పాటుచేశారు. కమిటీ సభ్యులు ఎంవీఎస్ ప్రసాద్, అనిశెట్టి చిరంజీవి, మేడిబోయిన చక్రరావు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండలంలోని పద్మాపురం పంచాయతీ యండపల్లివలస రైల్వేస్టేషన్ ఆవరణ వద్ద రైల్వే ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గమ్మ విగ్రహం వద్ద శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు వెంకటరావు, విష్ణు, రైల్వే ఉద్యోగులు, వాయుపుత్ర మోటార్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అడ్డతీగల : దేవీ నవరాత్రుల్లో భాగంగా పవనగిరి క్షేత్రంలో గిరి దుర్గా ఆలయంలోని అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని మరొక నామం అయిన కాత్యాయినీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. బాలికలకు షోడశోపచార పూజలు నిర్వహించారు. రక్షా తాళ్లను కట్టారు. తీర్థప్రసాదాలు అందించారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. పవనగిరి క్షేత్ర వ్యవస్థాపకుడు తణుకు వెంకటరామయ్య, విజయలక్ష్మి దంపతులు ఈ కార్యక్రమాలకు ఆధ్వర్యం వహించారు.

నేటి నుంచి ఉపాధి హామీ గ్రామసభలు

రాజవొమ్మంగి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టబోయే పనులను గుర్తించేందుకు ఈ నెల రెండవ తేదీ నుంచి ప్రతి పంచాయతీలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. ఆదేశాలందాయన్నారు.